RNI No : APTEL/2020/15905
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# “అభివృద్ధిని” “ప్రజలలోకి తీసుకెళ్లండి”





### 1872 క్లస్టర్లలో మహానాడు వీక్షణం
### టిడిపి ఔన్నత్యానికి సంకేతం
### మాజీ మంత్రి “కాకాణి” విమర్శలకు దీటుగాస్పందించండి
### విలుకానిపల్లి మహానాడు 4.5 క్లస్టర్ల వర్చువల్ వీక్షణ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 27**

కూటమి ప్రభుత్వం ద్వారా జరుగుతున్న సంక్షేమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని పోవాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విలుకానిపల్లి టి ఎమ్ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన వర్చువల్ వీక్షణ సమావేశంలోఆయన పాల్గొన్నారు టిడిపి నాయకులకు కార్యకర్తలకు దశ దిశ మార్గాలను సూచించారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గుర్తు చేశారు టిడిపిలోని ఆయా విభాగాల ప్రతినిధులుమాజీ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి చేస్తున్న విమర్శలను తాను ఖండించడం తప్ప మిగిలినవారుమౌనంగా ఉన్నారని కేవలం నేనొక్కడ్నేచివాట్లు తినాలా అని ప్రశ్నించారు.రెండవ రోజు గురువారం మహానాడు వర్చువల్ కు మహిళలను అధిక సంఖ్యలో తీసుకోరావాలని కోరారు.తాను దివంగత ముఖ్యమంత్రి పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి రామారావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునారా లోకేష్ తో పాటు మూడుతరాలతో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారుతెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి కావడం మహానాడు ను పొదుపు చర్యలలో భాగంగా 1872 క్లస్టర్ల ద్వారా వీక్షించడం ఏ పార్టీకి సాధ్యం కాని విషయం అన్నారుఅన్ని రాష్ట్రాల్లో కంటే సంక్షేమం పరుగులు తీయడం నారా లోకేష్ ద్వారపరిశ్రమలు పెట్టుబడులు తీసుకురావడం జరుగుతుందన్నారుమహిళా చట్టం వీగిపోయినప్పటికీ ముఖ్యమంత్రి మహిళలకు 33% రిజర్వేషన్లు అమలుకుకృషిచేస్తామని చెప్పడం జరిగిందన్నారు .రానున్న స్థానిక ఎన్నికలలో22 పంచాయితీలు గెలిపించుకోవలసిన బాధ్యతను గుర్తు చేశారు. 4.5 క్లస్టర్ల బాధ్యులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్ విజయ డైరీ డైరెక్టర్ కోడూరు శ్రీనివాసులరెడ్డి నిర్వహణలో నిర్వహించిన వర్చువల్ వీక్షణ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘు బాబు ప్రధాన కార్యదర్శి మన్నెంజితేంద్రతోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి పేడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు గూడూరు నారాయణతో పాటు ఆయా క్లస్టర్ల టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పాపిరెడ్డిపాలెం“స్మశాన ఆక్రమణ” “కంచ” తొలగింపు




### మండల రెవెన్యూ అధికారులకు మాజీ సర్పంచ్ గ్రామస్తుల విజ్ఞప్తి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే27**

మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలో గ్రామస్తులందరికీ అవసరమైన స్మశాన ఆక్రమణనుబుధవారం మాజీ సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య గ్రామస్తుల ఆధ్వర్యంలోవేణుగోపాలస్వామి ఆలయభూమిలోఆక్రమణకు గురైన 0.5సెంట్లను స్వాధీనం చేసుకున్నారు.దీనికి సంబంధించిన పూర్వపరాలను మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య పాత్రికేయ సమావేశంలో వివరించారు.ఈ గ్రామ అవసరాలకు అవసరమైన స్మశానం భూమి ఒక ఎకరా 54 సెంట్లు అనాదిగా ఉంది ఇటీవల దానిలో 036 సెంట్లు ఆక్రమణకు గురికావడంతో గ్రామస్తుల ఫిర్యాదు పై రెవెన్యూ సర్వే అధికారులు రీ సర్వే జరిపి హద్దులు కేటాయించారు. కానీ వేణుగోపాల స్వామి దేవస్థానం భూములను లీజుకు తీసుకున్న వ్యక్తి అందుకు విరుద్ధంగా కంచనాటారు. ఈ విషయం సర్వేపల్లి శాసనసభ్యు లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తేవడంతో ఆయన గతంలో అధికారులు సూచించిన హద్దుల ప్రకారం పరిష్కారం చేసుకోవాలని సూచించడంతో తాము కంచెను తొలగించినట్లు వివరించారు. స్మశానం ఆక్రమణకు గురైన 036సెంట్ల వివరాలను వివరించారు. 344 సర్వే నెంబర్ లో 09సెంట్లు 341 వేణుగోపాలస్వామి దేవస్థానం భూమిలో05 సెంట్లు 342లో 016 సెంట్లు 331లో 05 సెంట్లు ఉందన్నారు.కంచ తొలగింపు విషయాన్ని మండల రెవెన్యూ అధికారికి విన్నవించినట్లు తెలిపారు .కంచ తొలగింపు కార్యక్రమంలో స్థానిక మాజీసర్పంచ్ తో పాటు తిరువల్లూరు రామసుబ్బయ్య కరిముల్లా కావలి శీనయ్య. తిరువల్లూరు దయాకర్ కదురు పెంచలయ్య పేడూరు శీనయ్యగ్రామస్తులు ఉన్నారు

# ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి




**పూతలపట్టు స్వర్ణ సాగరంమే 27**

ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం అని పూతల పట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కలిగిరి మురళి స్పష్టం చేశారు బుధవారం పూతలపట్టు ప్రైవేట్ కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన పార్శ్వల్ మహానాడు కార్యక్రమంలో ఆయన ముఖ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దివంగనేత నందమూరి తారక రామారావు ఆశాలను స్మరించుకునే చరిత్ర సందర్భాలే మహానాడు అని తెలిపారు తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ రాజకీయాల్లో ప్రజాసేవలో పేద ప్రజల సంక్షేమం కోసం జన సంస్కరణ తీసుకొచ్చి సామాన్యుడు మనుషులు చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ దొరబాబు మండల నాయకులు గోపి చంద్రబాబు నాయకులు కార్యకర్తలు తరులు పాల్గొన్నారు

# మహానాడుకు పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు..

### ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీ వేమిరెడ్డి నివాళులు
### నియోజకవర్గంలో ‘హైబ్రిడ్ మహానాడు’కు అపూర్వ స్పందన

**కోవూరు, స్వర్ణ సాగరం, మే 27:**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న పసుపు పండుగ ‘మహానాడు’ వేడుకలకు బుచ్చిరెడ్డిపాలెం, కొడవలూరు మండలాల్లోని పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. బుచ్చిరెడ్డిపాలెంలోని తెదేపా కార్యాలయం, కేపీఆర్ కల్యాణమండపంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో 11 క్లస్టర్లకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఇంధన పొదుపు, ఖర్చుల నియంత్రణే లక్ష్యం..** అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపు, ఖర్చుల నియంత్రణ కోసం తెదేపా అధిష్ఠానం ఈ ఏడాది తొలిసారిగా లి’హైబ్రిడ్ మహానాడు’లి విధానాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ నూతన విధానానికి నియోజకవర్గంలో అపూర్వ స్పందన లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.“తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పుట్టిన తెదేపా..



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తోంది.”....వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీ.మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడులో పొలిట్‌బ్యూరో సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తెదేపా పట్టణ, గ్రామీణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, క్లస్టర్ ఇన్చార్జ్ వింజం రామానాయుడుతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# గణనాధుని సేవలో కర్ణాటక రాష్ట్ర మంత్రి శరణబసప్ప



**కాణిపాకం, స్వర్ణ సాగరం మే 27**

కాణిపాకం స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి ,కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్రం మంత్రివర్యులు శరణబసప్ప దర్శనాపూర , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరిటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తవణంపల్లి ఎస్.ఐ రమేష్ తదితరులు ఉన్నారు.

# కనిగిరి నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

### - దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 27**

వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర,సోదరీ మణులందరికీ హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ (ఈద్–ఉల్–అధా) చాలా పవిత్రమైన పండగని , మత సామరస్యానికి ప్రతీక అని, త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లాని ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పవిత్రమైన పండుగ మీ జీవితంలోకి త్యాగం, సహనం, శాంతి మరియు సంతోషాలను తీసుకురావాలని, అల్లాహ్ అనుగ్రహం ఎల్లప్పుడూ మీపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దద్దాల



**కనిగిరి స్వర్ణ సాగరం మే 27**

వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని తాడేపల్లిలోని వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు మరియు పార్టీ బలోపేతానికి అత్యంత కీలకమైన సంస్థాగత నిర్మాణాన కమిటీల డిజిటలైజేషన్ మరియు వెరిఫికేషన్ ప్రక్రియ,ా×= పై దీూా ల జాబితా వంటి పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ గారు నియోజకవర్గం లో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు, మరియు కష్ట కాలంలో పార్టీ నాయకులకు , కార్యకర్తలకు అండగా నిలుబడుతున్న తీరుకు గాను దద్దాల నారాయణ యాదవ్ గారిని అభినందించి, అండగా ఉంటానని భరోసా కల్పించినట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించాలని, ఎన్నికలలో నిలబడే పార్టీ అభ్యర్థుకు, కార్యకర్తలకు, నాయకులకు తోడుగా నిలబడాలని జగన్ మోహన్ రెడ్డి గారు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**కనిగిరి స్వర్ణ సాగరం మే 27**



కనిగిరి పట్టణంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం సిపిఎం నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మోటార్ సైకిళ్లకు తాళ్లు కట్టి లాగుతూ ఫ్లకార్డులు ప్రదర్శించి నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతూ నిర్లక్ష్య పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజల జీవనం కష్టతరంగా మారుతోందన్నారు. వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, నరేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ప్రసంగి, చిన్నకేశవులు, కాశయ్య, అడివయ్య, శ్రీను, టోపివలి, ధర్మయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండలం లో పసుపు మయమైన మహానాడు వేడుకలు






**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మే 27**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని నందిని ప్లాజా, ఎస్ ఎల్ వి, కళ్యాణ మండపం, భాగ్యలక్ష్మి కల్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమం భారీ కార్యకర్తల మధ్య విజయవంతమైంది ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి మహానాడు కార్యక్రమాన్ని బంగారుపాలెం మండలంలో ప్రారంభించారు ఈ సందర్భంగా మండల పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి ప్రసాద్ లు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని అధికారంలో లేనప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలు ఇబ్బందులకు గురైన ఎవరికి భయపడకుండా ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కృషి చేస్తారని తెలిపారు అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం నాయకులు ప్రసంగాలు బిగ్ స్కిన్ ద్వారా మండల నాయకులు కార్యకర్తలు విక్షణ చేశారు రాష్ట్రంలో పేదల సంక్షేమం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎన్నికల తర్వాత రూపొందించిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను తయారు చేస్తూ వారిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చిత్రపటం కు తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మహానాడు సంబంధించి పలు విషయాలను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ జయచంద్ర నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు, బుసా నాగరాజు గౌడ్,జనార్ధన్ గౌడ్,ఎన్ పి కోదండ రామానాయుడు,కుప్పాల మురళి,కోకా ప్రకాష్ నాయుడు,లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడు,కిరమంద శ్రీనివాసులు, బాలకృష్ణ నాయుడు, నాగరాజ నాయుడు,సుబ్రహ్మణ్యం నాయుడు,కోదండ యాదవ్, రమేష్,గిరి,హరి,రాధా కృష్ణ, కొండేటి శివ,మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# అక్రమ వసూళ్లకు పాల్పడితే తప్పదు వేటు





## జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

## జాతీయ రహదారిపై అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పోలీసులపై వేటు

## మామూలు ముట్టకపోతే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల

## డ్రైవర్లను భయభ్రాంతులకు గురి చేసే వసూల్ రాజాల ఆట కట్టించిన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు

**వర్ణ సాగరం,సూళ్లూరుపేట మే 27 :**

నిత్యం జాతీయ రహదారిపై వందలాది వాహనాలు రాష్ట్ర సరిహద్దు దాటుతుంటాయి.అందులో అక్రమ అలవాట్లు, మూగజీవాల తరలింపులు జరుగుతుంటాయి.ఇదే అదునుగా భావించిన కొందరు పోలీసులు డ్రైవర్ల భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడడం వారికి పరిపాటయింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో కొందరు పోలీసు అధికారులు రాత్రివేళలో జాతీయ రహదారులపై అడ్డగోలుగా వాహనాలు పార్టీ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు దృష్టికి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో,నాయుడుపేట నుండి తడ బివిపాళ్ళెం చెక్ పోస్ట్ వరకు గట్టిగా నిఘా ఏర్పాటు చేసిన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడుకు వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో నలుగురు కానిస్టేబుల్ లపై వేటు వేశారు.మంగళవారం రాత్రి సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలం బీవీపాళ్ళెం అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న ఆ నలుగురు కానిస్టేబుళ్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అడ్డంగా బుక్కయ్యారు.ఏఆర్ కు చెందిన కానిస్టేబులు రవి,సురేష్,రాజులు మరియు హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణను క్రమశిక్షణ చర్యల క్రింద సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆ నలుగురు కానిస్టేబుల్ పై చట్టబద్ధంగా చర్యలు చేపట్టాలని,చట్టానికి అందరూ సమానమేనని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు అధికారులను హెచ్చరించారు.

**మామూలు ముట్టకపోతే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల**

వాహనదారులను అలా భయభ్రాంతులకు గురిచేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అవినీతికు పాల్పడితే ఉపేక్షించబొమ్మంటూ గట్టిగా తమ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.మీరు అడిగింది ఇవ్వకపోతే అభం శుభం తెలియని లారీ డ్రైవర్ల పై మీ ప్రతాపం ఏమిటని నిలదీశారు.నిష్పక్షపాతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి జరిమానాలు విధించి కేసులు నమోదు చేయండి అంతేకానీ ఇలా చట్ట వ్యతిరేక అవినీతికి పాల్పడం సమంజసం కాదని ఇకనైనా సిబ్బంది తీరును మార్చుకోవాలి లేకపోతే వేటు తప్పదని సిబ్బందిని హెచ్చరించిన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు.

# వాకాడులో ఘనంగా మిని మహానాడు కార్యక్రమం

## స్వచ్ఛందంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, మహిళలు




**స్వర్ణసాగరం వాకాడు**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా అత్యున్నత స్థాయిలో నిర్వహిస్తున్న మహానాడులో భాగంగా మొదటి రోజు వాకాడు మండల కేంద్రంలోని షాధీమాంజిల్ కళ్యాణ మండపం నందు వాకాడు మండల టీడీపీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా మండల నాయకులు టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమావేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వర్చువల్ స్క్రీన్ మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ప్రజలకు చేసిన సంక్షేమాన్ని, రాష్టా అభివృద్ధికి అయన చేసిన కృషిని ప్రసంగం ద్వారా అందరూ ఓపికగా,ఆసక్తిగా విన్నారు వాకాడు మండలంలోని వందల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు,మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో,సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి,దువ్వూరు జనార్ధన్ రెడ్డి,దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,బత్తెన ప్రమీల, బుజగేంద్ర, పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, తుమ్మల మోహన్ నాయుడు, మన్నెపల్లి వేణు నాయుడు, గంగాధర్ రెడ్డి ,చంద్రభూషన్ రెడ్డి, ధనుంజయ్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లిపూడి పోలేరమ్మ జాతరలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కలవగుంట భరత్ రెడ్డి,

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,

## గ్రామ నాయకులు ఘన స్వాగతం,



**స్వర్ణసాగరం -తొట్టంబేడు,**

తొట్టంబేడు మండలంలోని కల్లిపూడి గ్రామంలో నిర్వహించిన పోలేరమ్మ జాతర వేడుకల్లో ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు పెరుమల్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం పండితులు ఆశీర్వచనం అందించగా, అమ్మవారి తీర్థప్రసాదాలను భరత్ రెడ్డికి అందజేశారు. జాతర వేడుకలు భక్తుల సందడితో వైభవంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో మురళి, మునిరాజా, ముని, బాలు, ధన, చంద్ర, వెంకీ, నాని, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహానాడు



**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**

తెలుగుదేశం పార్టీ పసుపు పండగ మహానాడు మండల కేంద్రమైన పెళ్ళకూరులో బుధవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా ఉత్సాహంగా మహానాడుకు విచ్చేసి కనులు పండుగగా నిర్వహించుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని, రాష్ట్ర అభివృద్ధిలో పార్టీ శ్రేణులు క్రియాశీలక పాత్ర పోషించాలని ఆ పార్టీ జాతి అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిజిటల్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పలు ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులంతా ఆనందంగా మహానాడుకు చేరుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చెంచు రామ నాయుడు, మాజీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మొదలైన గుత్తివారిపల్లె గంగ జాతర




**రేణిగుంట స్వర్ణ సాగరం మే 27**

మండలంలోని గుత్తి వారి పల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గంగ జాతర మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా మొదలయ్యాయి. గ్రామ ఆడపడుచు అయిన చీరాలమ్మకు సాయంత్రం గ్రామంలోని మహిళలంతా సామూహికంగా పొంగళ్ళు, పూజా సామాగ్రిని పంబజోడుల వాయిద్యాలు నడుమ ఆలయం వద్దకు తీసుకొని వచ్చి ఆలయ ప్రాంగణంలో ప్రసాదాలను సిద్ధం చేశారు. అనంతరం అమ్మవారి కి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామంలో జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యుత్ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతర కు వివిధ ప్రాంతాల నుంచి సొంత ఊరికి అందరూ రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# శ్రీ ఇండస్ట్రీట్ అధినేత ఈశ్వర్ నాయుడు ను సన్మానించిన కరిడివారిపల్లి గ్రామస్తులు

**బంగారుపాలెం.స్వర్ణసాగరం. మే 27**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని బొమ్మయిపల్లె గ్రామానికి చెందిన శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు ను బుధ వారం కరిడివారిపల్లి గ్రామస్తులు ఈశ్వర్ నాయుడు, బుజ్జి నాయుడు, కృష్ణ,నరేష్ లను వజ్రలాపురం గంగమ్మ జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలవలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కరిడివారిపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు కరిడివారిపల్లి గ్రామ అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నాడని వజ్రాలపురం బోయకొండ గంగమ్మ జాతర సందర్భంగా మండల ప్రజలకు విందు భోజనాలు ఏర్పాటు చేసి తన ఔన్నత్యంను చాటుకున్నారని ఇలాంటి ధర్మకర్తను సన్మానించడం సంతోషకరమని గ్రామస్తులు తెలిపారు